RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 239 పేజీలు - 08 మంగళవారం 22 జులై 2025

## అత్యాధునికంగా ఖమ్మం మార్కెట్ అభివృద్ధి

**- పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



**తొలి అక్షరం/ఖమ్మం,జూలై21:** రాష్ట్రంలో ఖమ్మం మార్కెట్‌ను మోడల్ మార్కెటింగ్ గా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రూ.150 కోట్లతో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునికీకరణ పనులు చేపట్టారు. మార్కెట్ చుట్టూ 6 గేట్లు ఏర్పాటు- చేయాలని తుమ్మల అధికారులకు సూచించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో అన్ని వసతులూ ఏర్పాటు- చేస్తున్నామని, సంక్రాంతి నాటికి మార్కెట్ పనులు పూర్తి చేస్తామని తెలియజేశారు. మార్కెట్ విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారికి స్థలాలు ఇస్తామని, మార్కెట్ చుట్టూ ఆహ్లాదకరమైన పరిస్థితి ఉండేలా చూస్తామని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



### భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండండి

- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై21:** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు- చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని మిగతాది 2లో...

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే
- మీడియాతో మాజీ మంత్రి హరీష్ రావు

**తొలి అక్షరం/సిద్దిపేట,జూలై21:** స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో



ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మిగతాది 2లో...

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సిఎంను కలసిన మంత్రి సీతక్క తదితరులు



2లో

## ఉగ్రవాదం,నక్సలిజం నుంచి

# విముక్తి

- విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ఉగ్రమూకల ధ్వంసం
- మైన సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది
- అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ





**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 21:** స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ మిగతా2లో...




2లో

## ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా..!

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి


- ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి
- రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 21:** వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభ మయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రా రంభ మయ్యాయి. ఈ క్రమంలో మిగతా2లో...

## లోక్‌సభలో గొంతు నొక్కారు

- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు
- ఏక పక్షంగా సమావేశాలు తీరు
- విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 21:** లోక్ సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు మిగతా2లో...

## కేరళ మాజీ సిఎం కన్నుమూత..

- విషాదంలో అభిమానులు



2లో

## 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- సాధ్యం కాదని తెలిసీ బిసీ ఓట్ల రాజకీయం
- రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జులై 21:** బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా2లో...





## సమాచార కమిషనర్లలో బిసిలు, ఎస్టీలు ఏరీ: కవిత

**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై21:** ఇటీవల కాలంలో తెలంగాణ జాగృతి తరపున ఎమ్మెల్సీ కవిత కీలక పోరాటాలు చేస్తూ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. మిగతా2లో...

# ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం

- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సిఎంను కలసిన మంత్రి సీతక్క తదితరులు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై21:** ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా -టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు- చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు- మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఇదిలావుంటే జీవోకు నిరసనగా జిల్లా బంద్‌ను కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో సిఎం కూడా సానుకూలంగా స్పందించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు.రేవంత్ ప్రభుత్వం అన్నదా తలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండి పడ్డారు. కాంగ్రెస్ అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్న సాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శి ంచారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని మాజీమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.


# కేరళ మాజీ సిఎం కన్నుమూత..

- విషాదంలో అభిమానులు



**తొలి అక్షరం/తిరువనంతపురం, జులై 21:** కేరళ రాజకీయాల్లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ కమ్యూనిస్ట్ నేత, మాజీ సిఎం వెలిక్కకట్టు శంకరన్ అచ్యుతానందన్ కన్నుమూ శారు. 101 ఏళ్ల అచ్యుతానందన్ వయస్సు భారంతో అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరారు. సోమవారం ఆయన చికిత్స పొందుతూ తుద శ్వాస విడిచారు. 1923లో జన్మించిన అచ్యుతానందన్, సిపిఐఎం వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. 1940లో ఆయన కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1964లో సిపిఎం నుంచి బయటకు వచ్చారు.ఆ తర్వాత సిపిఐ స్థాపనలో కీలక పాత్ర పోషించారు. 1985లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా నియమితులయ్యారు. 2006 నుంచి 2011 వరకూ కేరళ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. 2016 నుంచి ఆరోగ్య సమస్యలతో ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. రాజకీయాల్లో ఉంటూనే ఆయన పలు ఉద్యమాలు కూడా చేశారు. పున్నప్ర-వయలార్ ఉద్యమం, మునార్ భూసేకరణ, లాటరీ మాఫియాపై పోరాటం, ఫిల్మ్ పైరసీపై ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఉద్యమాల కారణంగా 5 సంవత్సరాల పాటు జైలు శిక్ష, 4.5 సంవత్సరాల పాటు అజ్ఞాతంలో ఉన్నారు.అచ్యుతానందన్ మరణంతో రాష్ట్రం ఓ గొప్ప నాయకుడిని కోల్పోయిందని రాష్ట్ర రాజకీయ ప్రముఖులు అన్నారు. ఆయన మృతికి రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

# ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా..!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ: జులై 21:** దేశ రాజకీయాల్లో సంచలనాత్మక ఘటన చోటుచేసుకుంది. భారత ఉప రాష్ట్రపతి మరియు రాజ్యసభ చైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖడ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ఉప రాష్ట్రపతి పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సోమవారం తన రాజీనామా లేఖను పంపించారు. అనారోగ్య కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. తనకు ఉప రాష్ట్రపతిగా అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు.జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అంతకుముందు 1990-91లో కేంద్రమంత్రిగా, 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించారు.కిసాన్ పుత్రుడిగా దేశ రాజకీయాల్లో గుర్తింపు పొందిన ఆయన, జనతాదళ్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. గతంలో శాసనసభ, లోక్‌సభ సభ్యుడిగానూ పనిచేశారు.

# సమాచార కమిషనర్లలో బిసిలు, ఎస్టీలు ఏరీ: కవిత

(మొదటి పేజీ తరువాయి)

అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో పాటు- సొంతపార్టీ బీఆర్ఎస్ తీరుగా బహిరంగంగా ఎండగడుతున్నారు. తాజాగా ఎక్స్ వేదికగా సమాచార హక్కు చట్టం కమిషన్‌లో కమిషనర్ల నియాకంలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ విమర్శల బాణం ఎక్కుపెట్టారు. సమాచార హక్కు చట్టం కమిషన్‌లో బీసీలు, ఎస్టీలకు చోటు- ఇవ్వరా అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశు వులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటైల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు- కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోండంటూ అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు- చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసు కోవాలని.. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర పక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఉగ్రవాదం,నక్సలిజం నుంచి విముక్తి

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు- పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు.అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి. పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోడీ వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు, వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇంటెలిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు శాంతి ఒప్పందం జరిగిందా ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఖర్గే గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# లోక్‌సభలో గొంతు నొక్కారు

(మొదటి పేజీ తరువాయి)

ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయా రన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభ మయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్'తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

(మొదటి పేజీ తరువాయి)

రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా? ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగుల ఆయురారోగ్యాలు

# భద్రమేనా



- అనువంశిక ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచార్య

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),జూలై21:** ప్రపంచమే ఓ కుగ్రామమై విరాజిల్లుతోంకిది.ప్రపంచాన్ని శాస్త్ర సాంకేతిక పరినం అంతగా శాసిస్తోంది.పారిశ్రామికీకరణ వృద్ధి వలన ఉద్యోగ ఉపాధి కల్పన సరళతర మయ్యింది.ఎందరో నిరుద్యోగులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి దొరుకుతోంది,ఈ పరిశ్రమలు తమ ఉత్పత్తుల అమ్మకాలూ ఎగుమతులూ, దిగుమతులూ వంటి కార్యకలాపాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు సమకూరుతున్నాయి, తద్వారా జీడీపీ వృద్ధిరేటు గరిష్ట స్థాయిలో ఎగబాకుతోంది,దీనివలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాలు కళకళలాడుతూ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలూ, ప్రజా సంక్షేమ పథకాలూ నిరాటంకంగా అమలు చేయబడుతున్నాయి. దీనిని మనమందరమూ అంగీకరించి తీరాల్సిందే. హర్షించాల్సిందే. **అదే సమయంలో..** బహుళ జాతి కంపెనీలు ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ,అన్ని ప్రాంతాలలోనూ తమ పరిశ్రమలు, విస్తరిస్తూ, నెలకొల్పుతూ, వాటివాటి వాణిజ్య కార్యకలాపాలు సాగిస్తున్నాయి, ఫలితంగా ఆ యా పరిశ్రమలలో స్థానిక,స్థానికేతర ఉద్యోగులు రాత్రి షిఫ్టులూ,పగటి షిఫ్టులూ విధులు నిర్వహిస్తున్నారు, ఒక్కో కంపెనీ ఒక్కో విధంగా పగటి షిఫ్టులూ,రాత్రి షిఫ్టులూ సమయాలను మార్చుకుంటూ తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నది. **భౌగోళిక వ్యత్యాసాలు:**విదేశీ నేపథ్యమున్న కంపెనీలు ఆయా కంపెనీల యాజమాన్యాలూ,కార్య నిర్వహణాధికారులూ తమ సిబ్బందిని ప్రపంచంలో ఆయా దేశాలలో గల ఆయా శాఖల ఉద్యోగులచే ఏకకాలంలో పని చేయించే క్రమంలో ఆయా దేశాలలో పనిచేసే సిబ్బందీ,ఉద్యోగులకూ ఆయా దేశ కాలమాన పరిస్థితుల వలన కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు,కుటుంబ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. **ఒక దేశంలో రాత్రి-మరో దేశంలో పగలు:**ఒక్కో దేశంలో ఒక్కో సమయం మరో దేశంలో మరో సమయం చూపుతుంది, భౌగోళిక మార్పుల వలన సూర్యోదయాలూ,సూర్యాస్థమయాలూ,ఒక్కో దేశంలో ఒక్కోలా వుంటాయి,ఇది భూమి తనచుట్టూ తాను తిరుగుతూ, సూర్యునిచుట్టూ తిరుగడం దానికి పట్టే కాలము వంటి వాటిమీద ఆధారపడి వుంటుంది.ఈ దేశ కాల పరిస్థితుల ప్రభావానికి సాఫ్ట్ వేర్ ఉద్యోగులు కొన్ని రకాల దుష్ప్రభావాల బారిన పడి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.జీతం చూస్తే ఆరంకెలు,జీవితానికి ఆర్థికంగా ఏలోటూ వుండదు, కారూ,స్వంత ఇల్లూ,ఆడంబరమైన జీవితం,కానీ అనుభవించేందుకు ఆరోగ్యమే వుండదు.వేళకు తిండి వుండదు,నిద్ర ఉండదు, స్నానముండదు,ఏ మాత్రం విరామం అనేది లేకుండా ఏకబిగిన కూర్చుని లేచేపని లేకుండా కంప్యూటర్ తో గడపడం వలన అది విడుదల చేసే రేడియేషన్ వలన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.ఫలితంగా ఉత్పాదకశక్తీ,పనిలో నాణ్యతా వంటివి లోపిస్తాయి,ఏ చిన్న పొరపాటు జరిగినా క్షమాపణలుండవు, హెచ్చరికలసలే ఉండవు, నోటీసులు మచ్చుకైనా కనబడవు,దయాదాక్షిణ్యాలు లేశమయినా వుండవు,ఉద్యోగం నుండి తొలగింపు చాలా సర్వసాధారణం,ఆ భయంతో సెలవులు పెట్టడానికీ,పని వత్తిడినుండి కాస్త రిలాక్స్ అవడానికీ అవకాశం వుండదు, తప్పనిసరై సెలవు అడిగితే ఇక రానక్కరలేదని బెదిరింపులు సర్వసాధారణం.ఈ పరిస్థితులలో చాలా మంది కుటుంబ,వ్యక్తిగత జీవితానికీ నోచుకోక కుటుంబ సభ్యులను దూరం చేసుకుంటు న్నారు, కనీసం పండగకో, పబ్బానికో అయినా కుటుంబాలను కలవలేకపోతున్నారు,ఈ సాఫ్ట్ వేర్ పుణ్యమా అని కుటుంబ వ్యవస్థలూ,మానవ సంబంధాలూ ఛిద్రమైపోతున్నాయి, మర మనుషులుగా మిగిలిపోతున్నారు. అమెరికా యూరప్ మరియు ఆస్ట్రేలియా నుండి ఔట్సోర్ చేసిన ఉద్యోగాలు దేశీయ ప్రాజెక్టుల కంటే ఎక్కువగా ఉన్న భారతదేశం వంటి దేశాలలో ఐటీ ఉద్యోగులు భారతదేశంలో రాత్రి సమయంలో పనిచేయమని అడుగుతారు,ఇది ప్రపంచవ్యాప్తంగా పగటి సమయం అవుతుంది,ఉద్యోగులు రోజులో ఏ సమయంలోనైనా పని చేయటానికి అంగీకారాన్ని తెలుపుతారు, ఎందుకంటే మంచి జీతాన్ని సమకూర్చే ఉద్యోగం కాబట్టి. **రాత్రి షిఫ్ట్ వారి శరీర/జీవ గడియారానికి ఏమి చేటు చేస్తుందో వారు ఆలోచిస్తున్నారా** సర్రే విశ్వవిద్యాలయం "స్లీపింగ్ రీసెర్చ్ సెంటర్" శాస్త్రవేత్తలు రాత్రి షిఫ్టులలో పనిచేసే వారి రోగనిరోధక శక్తి తగ్గిపోతుందనీ, తద్వారా వ్యాధుల బారిన పడతారనీ. ముఖ్యంగా రాత్రిపూట పనిచేసే వారిలో రోగనిరోధక శక్తికి సంబంధించిన జన్యువులు ఆపివేయబడతాయనీ గుర్తించారు. మన శరీరాలు పగటిపూట పనిచేసి రాత్రిపూట నిద్ర ద్వారా విశ్రాంతిని పొందుతాయి, జన్యువులు మన శరీరంలోని జీవ గడియారం ఈ రకంగా ప్రోగ్రాం చేయబడి ఉంటు0ది. రాత్రి షిఫ్టులు ఈ జన్యుల యొక్క సమతుల్యతను కోల్పోయేలా చేస్తాయి.ఓ బహుళజాతి కంపెనీ ప్రధాన కార్యాలయం అమెరికాలో వుండి మన ఇండియాలో వారి సిబ్బందితో పనిచేయిస్తున్నప్పుడు,మన ఇండియాలో కంటే అమెరికాలో సుమారు ఓ పదిన్నర గంటలు వెనుక వుంటుంది,అనగా ఇండియాలో సూర్యోదయం సమయానికి, అమెరికాలో సుమారుగా సూర్యాస్థమయమవుతుంది.అంటే మనకు ఇక్కడ సూర్యోదయమైతే అక్కడ సుమారుగా నిన్నటి సూర్యాస్థమయమన్నమాట. మన పగటి వేళ వారికి రాత్రి అవడం వలన వారికి రాత్రి వేళలో సమయానికి ఆహారం,నిద్ర,విశ్రాంతి లభిస్తుంది,కానీ అదే సమయంలో వారికి పగలు అయ్యి మనకు రాత్రి అవుతుంది. **భారతదేశం యూఎస్ఎ నుండి ఎన్ని గంటల దూరంలో ఉంది** యూఎస్ఏ లో సమయం భారతదేశంలోని సమయం కంటే పది గంటల 30 నిమిషాలు వెనుకబడి ఉంది. **భారతదేశం కంటే యూకే 5 గంటలు వెనుకబడి ఉందా** భారతదేశంలో కంటే లండన్ లో ఐదు గంటల 30 నిమిషాలు ముందు ఉంటుంది. లండన్ లో అర్ధరాత్రి భారతదేశంలో సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలు.ప్రపంచంలో ఏ మానవుడికైనా రాత్రులందు మాత్రమే శరీరంలోని అవయవాలన్నీ విశ్రాంతి పొందుతాయి,అలా పొందాలి కూడా. మరలా పగటిపూట ఉత్సాహంగా పనిచేయడానికి శరీరం,దానికి సహకరించే ఇతర అవయవాలూ సిద్ధపడతాయి, ఈ రకమైన జీవక్రియల వలన శరీరంలోని అన్ని ధాతువులూ రాత్రి వేళలలో విశ్రాంతి ద్వారానూ,వ్యర్థాల విసర్జనల ద్వారానూ పునరుజ్జీవనం పొంది తెల్లవారి నుండి మరల రాత్రి వరకు మానసికంగానూ శారీరకంగానూ కొత్త ఉత్సాహంతోనూ నాణ్యమైన పనితీరును కనబరుస్తాయి. ఈ సూత్రం ప్రపంచంలోని అన్ని దేశాల మానవులకు,కాలమానాలకూ వర్తిస్తుంది,ఇదే క్రమంలో మన ఇండియాలోని పగటి వేళంతా,అమెరికాలోని రాత్రి వేళలో అక్కడి యాజమాన్యాలూ,సమయానికి ఆహార పానీయాదులూ, కంటినిండా నిద్రాదుల ద్వారా వారు సేదదీరిన తదుపరి,మన ఇండియాలో రాత్రి పూట కంటి నిండా నిద్రపోయి విశ్రాంతి తీసు కోవాల్సిన సిబ్బందినీ, ఉద్యోగులనూ సమయానికి ఆహారాదులూ, నిద్ర లేకుండా పని చేయిస్తూ జాగరణ చేయిస్తున్నారు.ఇది చాలా దారుణమైన పరిస్థితి. ఉదాహరణకు నేపాల్ దేశీయులైన గూరాలకు రాత్రి నిద్ర రాదు,పగలు పని చేయలేరు,అందుకే వారు రాత్రి వేళలలో కాపలాకాస్తూ పగలు నిద్రబోతారు,ఇది అక్కడివారి శరీరాలూ,జీవక్రియలూ తరతరాలుగా ఈ పద్ధతికే అలవాటు పడిఉన్నాయి,మన భారతీయులకు పగలు నిద్ర రాదు,రాత్రి పని చేయలేరు,అందుకు వారి వారి శారీరక మానసిక ఆరోగ్యాలు సహకరించవు.ఇందుకు తగ్గట్టుగా వారి వారి ఉద్యోగ ఉపాధి మార్గాలు బాధ్యతలూ ఉండాలి. **రాత్రి జాగరణ పగటి నిద్ర ఎంతకు సమానం** దీనికి ఏ కొలమానంతోనూ పోల్చలేము, మానవ శరీరం ఆయా భౌగోళిక పరిస్థితులకు తగినట్టుగా తరతరాలనుండి కొన్ని సమయ పాలనలకూ,జీవ గడియారం కాల నియమాలకు అలవాటుపడి వుంది,ఇది మధ్యలో వచ్చింది కాదు,తరతరాలు గానూ,శిశువు పుట్టినప్పటి నుండీ ఈ ప్రక్రియ కొనసాగుతోంది,అంటే ఉదయం లేవడం,మలమూత్ర విసర్జనలూ, పళ్ళు తోముకోవడం, అల్పాహారం,మధ్యాహ్నం భోజనం,రాత్రి భోజనం,పగటిపూట సుమారు ఎనిమిది గంటలు ఉద్యోగ ఉపాధి కోసం పనిచేయడం, ఎనిమిది గంటలు నిద్ర పోవడం,ఈ అలవాట్లకు భారతీయ జీవనం నరనరానా జీర్ణించుకుంది,అలా శరీరాలు అలవాటు పడినాయి, ఆకస్మికంగా రాత్రి నిద్రను కోల్పోయి,విధులు నిర్వహించడం వలన పగలు ఏ పనీ చేయలేకా,పగలు నిద్ర రాకా బహుళ జాతి కంపెనీల ఉద్యోగులు అనారోగ్యం పాలవుతున్నారు, మన శారీరక ధర్మాలు నిర్వహణ ఏ వేళల్లో జరగాల్సినవి ఆయా వేళల్లోనే జరగాలి,రాత్రి వేళల్లో జరగాల్సినవి పగటివేళల్లోనూ,పగటి వేళల్లో జరగాల్సినవి రాత్రివేళల్లోనూ జరగడం వాంచనీయం కాదు,అందుకు శరీరమూ,మనసూ సహకరించవు.అది ప్రకృతి విరుద్ధం కూడానూ,ఈ పరిస్థితులవలన ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా ఆహారం సమయంలో ఆహారం,నిద్ర సమయంలో నిద్ర కరవై శారీరక మానసిక రుగ్మతలు వేధిస్తాయి,వాటిలో ముఖ్యంగా మానసిక వత్తిడీ,ఊబకాయం,అజీర్ణ వ్యాధులూ,శుక్రకణాలు లోపించి సంతాన లేమి,స్త్రీల గర్భాశయ వ్యాధులూ, తలనొప్పీ,నడుమునొప్పీ, మెడ నొప్పీ,నాడీ మండల వ్యాధులూ, మస్తిష్క వ్యాధులూ,కీళ్ళ వ్యాధులూ, కండ్ల వ్యాధులూ,ఇలా ఒకటేమిటి పేర్లు లేని వ్యాధులెన్నో ఉత్పన్నమవుతాయి, శారీరక,మానసిక వత్తిడి తట్టుకోలేక "సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మ హత్య"అనే వార్తలు పత్రికలలో అడపాదడపా తారసపడున్నాయి, ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే అవే ఆత్మహత్యలు,అడపా దడపా నుండి నిత్యకృత్యమై పోతాయి. **వర్క్ ఫ్రమ్ హోమ్** ఈ వర్క్ ఫ్రమ్ హోమ్ కరోనా సమయంలో ప్రారంభమైంది.. ఒకరినుండి మరొకరికి సోకకూడదనే ఉద్దేశ్యంతో ఇంటి వద్ద ఉండి పనిచేసే విధానం చిన్నా చితకా కంపెనీల నుండి, బహుళజాతి కంపెనీల వరకు అమలు చేస్తున్నాయి,ఇంటివద్ద ఉండి పనిచేసే విధానానికి బహుళజాతి కంపెనీలు బాగా అలవాటు పడి నట్లున్నాయి,కార్యాలయంలో అయితే పనిగంటల పరిమితి ఉంది, భోజనానికి,టీ,కాఫీలకు, లఘు శంకలకు విరామ సమయాలుంటాయి,కానీ ఇంటివద్ద నుండి పని అంటే 24/7 ఆన్ డ్యూటీ..కడుపునిండా తినేపని లేదు,కంటినిండా నిద్రపోయేపని లేదు,తిన్నది అరిగేపని లేదు,అరిగింది విసర్జించేపనిలేదు, నిరంతరం పని ధ్యాసే..కుటుంబ జీవితం కనుమరుగై పోయింది,ఈ విధానం వలన కంపెనీల ఉత్పాదక శక్తి గణనీయంగా పెరిగిందన్నది కాదనలేని నిజం,కానీ అదే సమయంలో సిబ్బందీ, ఉద్యోగులూ, అలాగే కుటుంబాలూ తమ ఉత్పాదకశక్తినీ కోల్పోతున్నాయి.ఇంటివద్ద పనిచేసే విధానం కుటుంబ సభ్యులకు అత్యంత సమీపంలో గడపగలగడం ఒక తీరని ఆశ గానే మిగులుతుంది,పనిలోబడి తలెత్తి చూసి భార్యాపిల్లలను పలకరించే పరిస్థితులు చాలా అరుదనే చెప్పాలి.కార్యాలయ పని వేళల్లో మధ్య మధ్య కాస్త విరామం దొరుకుతుంది,కానీ ఇంటివద్ద పని విధానంలో అన్ని చేతికందేంత దూరంలోనే ఉంటాయి,కానీ కంచంలోని అన్నం తినలేడు,కప్పులోని కాఫీ తాగలేడు, తాను మంచంపై ఉన్నా, సోఫాలో ఉన్నా కాస్తయినా సేద దీరలేడు. అంతెందుకు..మల మూత్ర విసర్జనలైనా ప్రశాంతంగా విసర్జించగలుగుతున్నాడా అనేదీ ప్రశ్నార్థకమే! **పరిష్కారం:** బహుళజాతి కంపెనీల యాజమాన్యాలు ఒక్కసారి ఆలోచించాలి..ఇతర దేశాలలోని వారి వారి కంపెనీల సిబ్బంది, ఉద్యోగుల విధుల విషయంలో ఆయా దేశాలలోని కాలనియమాలకూ, అదే సమయాల్లో వేరే ఇతర దేశాలలోని కాల నియమాలకూ గల వ్యత్యాసాలను గమనించాలి,అందుకు అనుగుణంగానే ఆలోచన చేయాలి,అందుకు తగిన సిబ్బందికి ఉద్యోగులకి విధులు కేటాయించాలి. ఆయా దేశాల యొక్క భౌగోళిక వాతావరణ పరిస్థితుల కనుగుణంగా సిబ్బంది, ఉద్యోగుల చేత పని చేయించుకుంటే ఆయా కంపెనీల ఉత్పాదకశక్తి గణనీయంగా పెరుగుతుంది,సిబ్బందీ,ఉద్యోగుల పనితీరులో నాణ్యత కూడా పెరుగుతుంది,ఆయా కంపెనీల వృద్ధి రేటు గణనీయంగా పెరిగి సత్ఫలితాలు పొందగలుగుతారు. **పాలకులు జోక్యం చేసుకోవాలి:** పారిశ్రామికీకరణ వలన ఆయా దేశాలు, ప్రభుత్వాల ద్వారా స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయి,ఇది కాదనలేని సత్యం,అదే సమయంలో పరిశ్రమల యాజమాన్యాలు "మా దేశ కాలమానాన్నే అనుసరిస్తాం,దానిని అందరూ పాటించాల్సిందే"అనే ధోరణి నిరంశత్వాన్నీ తెలియజేస్తోంది. ఈ విషయంలో పాలకులు జోక్యం చేసుకోవాలి.బహుళ జాతి కంపెనీలు,వారు స్థాపించిన, స్థాపించబోవు పరిశ్రమలకు అన్ని రకాల సౌకర్యాలనూ, అనుమతులనూ ఇచ్చేటప్పుడే స్థానిక భౌగోళిక పరిస్థితులకు అణుగుణంగా కాలనియమాలను అనుసరించేలా, అమలు పరిచేలా ముఖ్యంగా ఆయా దేశాల కాలమాన పరిస్థితుల కనుగునంగా, సిబ్బందీ,ఉద్యోగుల విధుల కేటాయింపు విధానాలు రూపొందించి అమలు చేసేందుకు ఆయా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి."ఉపాధి ఉత్పాదకత పెంచాలి::కానీ అనారోగ్యం కాదు"

– "సర్వేజనాఃసుఖినోభవంతు–లోకాసమస్తాసుఖినోభవంతు



అనువంశిక ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచార్య

---

# వరంగల్‌లో జాతీయ స్థాయి

# క్రికెట్ స్టేడియం



- క్రీడాభివృద్ధికి ఒక మైలురాయి
- ఎల్వీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జూలై21:** వరంగల్ జిల్లాలో జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదించిన ఆలోచన పట్ల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.ఇది కేవలం మౌలిక వసతుల కల్పన మాత్రమే కాదని, ఈ ప్రాంత యువతకు ఆశ, ఉత్తేజం, మరియు అవకాశాలను అందించే ఒక ప్రగతిశీల ముందడుగు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. **ప్రతిభకు కొదవలేదు, వసతులే కీలకం:** వరంగల్ జిల్లాలో క్రీడా ప్రతిభకు కొదవలేదని, అర్జున అవార్డు గ్రహీతలు పిచయ్య, జై చందర్ వంటి ఎందరో క్రీడాకారులు ఈ మట్టి నుంచే ఎదిగారని ప్రముఖులు గుర్తు చేస్తున్నారు. అయితే సరైన వసతులు లేకపోవడం వల్ల ఎంతో మంది యువ క్రీడాకారులు తమ కలలను వదులుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, ప్రతిపాదిత స్టేడియం నిర్మాణం ఈ పరిస్థితిని మార్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తున్నారు. **మాజీ ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టి:** మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే వరంగల్‌లో క్రీడా వేదికల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అప్పట్లో స్టేడియం నిర్మాణం కోసం నిండు మనస్సుతో ప్రారంభమైన ప్రయత్నం, రాజకీయ ఐక్యత లేకపోవడంతో ఆగిపోయింది. అదే సమయంలో విశాఖపట్నంలో ప్రారంభమైన స్టేడియం నేడు అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌లకు వేదికగా నిలవడం గమనార్హం. **ప్రస్తుత నాయకత్వానికి అభినందనలు:** పూర్వ వరంగల్ జిల్లా అభివృద్ధి దిశగా వెళ్తున్న ఈ శుభసమయంలో, నాయకులందరూ కలిసి ప్రజల ఆకాంక్షను పరిగణనలోకి తీసుకుని ఈ కలను సాకారం చేయడానికి కృషి చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును చేపట్టిన ప్రతి ఒక్క నాయకునికి, దానికి ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి కి శతకోటి వందనాలు తెలుపుతున్నారు.ఈ స్టేడియం నిర్మాణం వరంగల్ జిల్లాలో క్రీడల వికాసానికి చిరస్మరణీయ ఘట్టంగా నిలవాలని, వరంగల్ క్రీడా కీర్తిశిఖరంగా ఎదగాలని పింగళి వెంకటేశ్వర రావు ఆకాంక్షించారు.



ఎల్వీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు

# మంత్రివర్యులు పద్మిని-రాజనర్సింహ నాటిన మొక్క పెద్దదైన రావి చెట్టు

**- మొక్క నాటించిన వన ప్రేమికుడు సమ్మయ్య**



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 21:** వరంగల్ జిల్లాని నెక్కొండ మండల కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సైన్స్ , టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ- శ్రీమతి పద్మిని వారి వివాహ వార్షికోత్సవ సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట గోపాలమిత్ర సెంటర్లో పంచాయతీరాజ్ సెక్రెటరీ ఏ. నరేష్ చే నాడు నాటించిన రావి మొక్కను, నేడు సంరక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ అడుగుతే అన్నం పెట్టేది కన్నతల్లి,అన్నీ తానై అండగా ఉండేది చెట్టితల్లి. నాటికి నేను నాటించిన రావి మొక్క పది నిమిషాలు పట్టలేదు. ఇప్పుడు చెట్టు అయింది. కానీ భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడానికి వటవృక్షం కావాలని, భగవంతుని వేడుకొని మంత్రివర్యులు రాజనర్సింహ - పద్మిని వారికి వన ప్రేమికుడు సమ్మయ్య వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వర్షాల కోసం పారుపల్లిలో బొడ్రాయికి నీటిని సమర్పించి బతుకమ్మ ఆడిన ఆడపడుచులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులకు పంటలు ఎండిపోకుండా ఉండాలని పారుపల్లి గ్రామ ఆడపడుచులు సోమవారం రోజున బొడ్రాయికి నీటిని పోసి బతుకమ్మ ఆడడం జరిగింది. పారుపల్లి గ్రామ ప్రజలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొనీ బొడ్రాయికీ బతుకమ్మలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**- తెలిపిన మాజీ జడ్పీటీసీ మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్.

# గోల్డ్ మెడల్ సాధించిన వెల్లంకి విద్యార్థిని



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 21:**నల్గొండ ఎన్జీ కాలేజ్ బీకాం టాపర్‌గా రామన్నపేట(మం) వెల్లంకి గ్రామానికి చెందిన బలికే శ్వేత నిలిచింది. బీకాం(సిఎ)లో కాలేజీ ఓవరాల్ టాపర్‌గా గోల్డ్ మెడల్ సాధించింది. 2024-25 బ్యాచ్‌లో మొత్తం 23 మంది బంగారు పథకాలు సాధిస్తే.. అందులో ఆమె టాప్ ప్లేస్‌లో ఉండటం విశేషం. తండ్రి బీరయ్య వ్యవసాయం చేస్తూ కూతురుని ఉన్నంతగా చదివిస్తున్నాడు. శ్వేత ప్రతిభను మెచ్చుకుంటూ గ్రామస్థులు, స్నేహితులు అభినందిస్తున్నారు.

# గ్రామాల్లో విచ్చలవిడిగా వీధి కుక్కల స్వైర విహారం...

- గ్రామ సింహాలే ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారిన వైనం...
- క్షణక్షణం భయం భయం
- ప్రాణ సంకటంగా మారిన కుక్క కాట్లు
- శునకాల స్వైర విహారంతో బెంబేలెత్తిపోతున్న చిన్నారులు మహిళలు
- స్పందించని అధికారులు ప్రజాప్రతినిధులు



**తొలి అక్షరం/నరసింహులపేట జులై 21:** గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి విశ్వాసానికి మారుపేరుగా నిలిచే శునకాలు దాడులకు తెగబడుతున్నాయి మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాలలో తండాలలో వ్యాప్తంగా గ్రామ పంచాయతీలోని ప్రతి గ్రామంలో సుమారు 20 నుంచి 25పైగా వీధి కుక్కలు ఉన్నాయి గ్రామాలలో స్వేచ్ఛగా గుంపులుగా స్వైర విహారం చేస్తూ కనపడిన వృద్ధులు చిన్నారులు మహిళలపై దాడులకు తెగబడుతున్నాయి వీధి కుక్కల దాడులు రోజు రోజుకు పెరుగుతుండడంతో చిన్నపిల్లలు వృద్ధులు రోడ్డు వెంబడి నడవాలంటే జంకుతున్నారు రాత్రి వేళలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ గ్రామస్తులకు వాహనదారులకు దడ పుట్టిస్తున్నాయి వీధి కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా కనీసం కుక్కలను కట్టడి చేయకపోవడం విడ్డూరం అని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఆరుబయట ఆడుకుంటున్న సమయంలో వీధి కుక్కలు ప్రజలపై ఎగబడి కరుస్తున్నాయి తీవ్ర గాయాలయ్యాయ తీవ్రంగా కుక్కల దాడిలో గాయాల పాలైన ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు స్పందించి మెరుగైన చికిత్సను అందించారు వీధి కుక్కలు వీరంగం సృష్టిస్తూ చిన్నారులు పెద్దలు అనే తేడా లేకుండా వారిపై విచక్షణారహితంగా దొరికిన చోట్ల భయంకరంగా దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి ఇటీవల కాలంలో నిత్యం కుక్క కాటు బాధితులు అనేకమంది ప్రభుత్వాసుపత్రికి వస్తున్నారు ప్రాణ సంకటంగా మారిన కుక్క కాట్లతో కుక్కల బెడద తీవ్ర రూపం దాల్చే పరిస్థితికి అర్థం పడుతుంది. ఇలాగే కొనసాగితే చిన్నారుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నట్లే ప్రజా ప్రతినిధులు అధికారులు దాడులు చేస్తున్న కుక్కలపై ఇప్పటికైనా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

# బాధ్యత కుటుంబాన్ని పరామర్శించిన మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్

- నెక్కొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు బిర్రు వేణు



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలలో పావని ఫోటో స్టూడియో. సీనియర్ ఫోటో గ్రాఫర్ తాటిపాముల వెంకటేశ్వర్లు.కుమారుడు విషువర్ధన్. దురదృష్టవశాతు.ఇటీవల మరణి ంచడం జరిగింది.అందుకు గాను నెక్కొండ మండలంలో ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ సంఘ సభ్యులందరు వెళ్లి వాళ్ళ కుటుంబన్ని పరామర్శించడం జరిగింది.దీనికి మండల అధ్యక్షులు బిర్రు.వేణు మాట్లాడుతూ ఇది బాధాకరమైన విషయం అ కుటుంనీకి తీరని లోటు అని బాధ వ్యక్తం చేయడం జరిగింది.అలాగే గౌరవ సభ్యులు.కూడికల రఘూవీర్.పసునూరి సూర్యనా రాయణ. వాళ్ళ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని చెప్పడం జరిగింది.మండల కమిటీ మెంబెర్స్. ఉపాధ్యక్షలు. ఏకంభ్రంకార్యదర్శి.దేవేందర్.కోశాధికారి.వినోద్.సంఘ సభ్యులు.రత్నం, సారంగపాని. యాకయ్ అశోక్,మధుశేఖర్.సతీష్, సుమన్,రాము,నవీన్,లింగ్,రమేష్, రాంబాబు, తదితర నెక్కొండ మండల ఫోటోగ్రాఫర్ మిత్రులందరూ పాల్గొన్నారు.

# రేపటి ఇందిర మహిళ శక్తి సంబరాలను విజయవతం చేయాలని పిలుపు నిచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 21:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోనీ రెడ్ రోస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఇందిర మహిళ శక్తి సంబరాలను విజయవంతం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మెన్ వీర్లపల్లి శంకర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అన్ని మండల పార్టీ అధ్యక్షులు, మహిళ సమాఖ్య సిబ్బంది, నియోజకవర్గ మహిళ అధ్యక్షులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. రేపు మధ్యాహ్నం 2 గంటలకు షాద్ నగర్ పట్టణంలోనీ రెడ్ రోజ్ ఫంక్షన్ లో నిర్వహించే ఇందిర మహిళ శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు మంజూరైన వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లని సన్మానించిన బొల్లికొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు





**తొలి అక్షరం/నెక్కొండ జూలై 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, బొల్లికొండ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ని,ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ల కమిటీకి ఉప అధ్యక్షుడిగా ఎన్నికైన రావుల హరీష్ రెడ్డి ని,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన భక్కి అశోక్ ని శాలువ తో సత్కరించిన బొల్లికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపి బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ల్ ఆవుల శ్రీనివాస్,లౌడీయ తిరుమల్ బొల్లికొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బనోత్ యకూ,వెంకన్న దప్పు గోపి నెహ్రూ వెంకన్న,మధర్, రవి,భీష్మచారి సాయిలు,సంతోష్,బాలాజీ హీరమన్ భద్రు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అలంకానిపేట,వెంకటాపురం,బొల్లికొండ, గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశాం

- హాజరైన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని వివిధ గ్రామాల కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు పనిచేయాలని, దిశా నిర్దేశం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్. నెక్కొండ మండలంలోని బోల్లికొండ,అలంకాని పేట, వెంకటాపురం, గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు లౌడీయ తిరుమల్, ఆవుల శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళాలి అన్నారు.అర్హులందరికీ ప్రతిఒక్క సంక్షేమ పథకాన్ని అందించడమే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలు ఆన్నారు.కార్యకర్తలు చేస్తున్న కృషిని అధిష్టానం ఎప్పటికప్పుడు గుర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బొల్లికొండ, అలంకాని పేట,వెంకటాపురం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రు నాయక్, బొల్లోకొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ నాయక్, గ్రామ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దప్పు వెంకన్న, బీష్మాచారి, బనోత్ యకూ,వెంకన్న, దప్పు గోపి, నెహ్రూ,వెంకన్న, మధర్ రవి,భీష్మచారి ,సాయిలు, సంతోష్ బాలాజీ, హీరమన్ భద్రు, రాంపల్లి శ్రవణ్,మాదాసు రామ్మూర్తి,సముద్రాల మల్లయ్య,గాజుల కృష్ణ,సముద్రాల కనకయ్య,ఆకలి ఉప్పలయ్య,ఈడంపాక ప్రకాశం,ఎడ్ల సురేందర్, కోల నరేష్,గుంటుక కొండల్, మాదాసి సుధాకర్,కోరుకొండ యాకయ్య,కొమ్ము దయాకర్, మైల వెంకన్న, మాదాసు సారంగం,వంగాల బాబు, బండారి అనిల్, రాజనాల సంపత్,జాటర్ హత్య నాయక్,బండారి సత్యం,మల్లం మల్లయ్య,మాచర్ల శేషగిరి,సుంకరి వాసు,కొండపల్లి సురేందర్,గుజేటి ప్రభాకర్,పోలెబోయిన వెంకన్న,జాటోత్ అఖిల్,బొమ్మగాని యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 23న సెర్ప్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేద్దాం

- ఎన్పీఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి పిలుపు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 21:** వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న హైదరాబాద్‌లోని సెర్ఫ్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా ఎన్పీఆర్డీ అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి నేతృత్వంలో ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా భుజంగారెడ్డి మాట్లాడుతూ....అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ ఇవ్వాలని హామీ ఇచ్చిందని అయితే అధికారంలోకి వచ్చి దాదాపు 19 నెలలు గడిచినా ఆ హామీని నెరవేర్చకపోవడం బాధాకరమని తీవ్రంగా విమర్శించారు.వికలాంగుల పింఛన్ పెంపుతో పాటు, చేయూత లబ్దిదారుల సమస్యలు కూడా ఇంకా పరిష్కారం కాలేదని, ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.జూలై 23న సెర్ఫ్ కార్యాలయం ముందు నిర్వహించే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వికలాంగులు, చేయూత లబ్దిదారులు, సంఘం నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ హక్కుల సాధన కోసం గళం వినిపించాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాదులో బోనాలు ఐతే ఇతర మండలాల్లో సెలవులా....




**తొలి అక్షరం/రామన్నపేట జులై 21:** ఆషాడ మాసంలో హైదరాబాదు జంటనగరాలలో బోనాల ఉత్సవాలు జరుగుతాయి. హైదరాబాదులో అవగానే శ్రావణమాసంలో ఇతర జిల్లాలలో బోనాల ఉత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో బోనాల సందర్భంగా విద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రభుత్వం ప్రకటిస్తుంది. కానీ హైదరాబాదులో బోనాలు ఉంటే, తెలంగాణలోని ఇతర మండలాలలోని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాలయాలకు సెలవులు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా హైదరాబాదులో నివాసం ఉండి జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి ప్రయాణ దూరం వల్ల కాలయాపన అవుతూ ఉంది. ఇక హైదరాబాదులో బోనాలు లాంటి ఒక ప్రాంతానికి చెందిన ఉత్సవాల కోసం ఇతర జిల్లాల్లోని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాలయాలకు సెలవులు ఇవ్వడమంటే ప్రభుత్వ ఉద్యోగులు అందరూ హైదరాబాదులో నివాసం ఉండండని ప్రభుత్వమే ప్రోత్సహిస్తూ ఉండటమే అని ప్రజలు అనుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే స్థానికంగా నివాసం ఉండక ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ప్రధాన ఆరోపణ. మరి ఇలాంటి స్థానిక పండుగలు, ఉత్సవాలకు అన్ని మండలాలకు కాకుండా సంబంధిత జిల్లా అధికారులకు సెలవులు నిర్ణయించుకునే అధికారం ఇస్తే బాగుండేదేమో అని ప్రజలు భావిస్తున్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదలకు ఇండ్లు

- ఆత్మకూరు(ఎం)లో ఉదయం నడకలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఆదివారం రోజున ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఉదయం పూట నడకలో భాగంగా ఆత్మకూరు(ఎం) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం వారు సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.ప్రతి గ్రామంలో ముందుగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారునికి పట్టు వస్త్రాలు,యాటను అందిస్తామని అన్నారు.ఆదివారం రోజున ఎమ్మెల్యే మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోతగానీ మల్లేష్ గౌడ్, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, తాజామాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా, తాజామాజీ ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్యభాస్కర్, యువజన కాంగ్రెసు నాయకులు యాస మురలీదర్ రెడ్డి,తొండల అనిల్ కుమార్,చిత్తర్ల అనిల్, మహేందర్ రెడ్డి, ఎన్ఎస్యూఐ నాయకులు యాస సుభాష్ రెడ్డి, కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఉదయం పూట నడకలో వారితో కలిసి వచ్చిన వారితో మాట్లాడుతూ ఇండ్లను పరిశీలిస్తూ కదలివెళ్ళుచూ ఇళ్ల లబ్ధిదారులతో త్వరగా ఇల్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు.నిజమైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుంది అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రతి పేదవాడికి కడుపు నిండా తిండి అందుతోందని తెలిపారు. వానాకాలం సీజన్లో పంట పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తమ ప్రభుత్వ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు.తమ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి, వారిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అంతరాలను దూరం చేయడం విజ్ఞానంతోనే సాధ్యం

- పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ని సందర్శించిన ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** సమాజంలోని సామాజిక అంతరాలను దూరం చేయడం విజ్ఞానంతో దూరం చేయాలని ప్రభుత్వవిప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గత సంవత్సర కాలంగా నిర్వహించబడుతున్న పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ని సోమవారంరోజు ప్రత్యేకంగా సందర్శించిన సందర్భంగా అయన మాట్లాడుతూ సమాజ మార్పు కోసం ఇలాంటి నాలెడ్జ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు.ఈనాలెడ్జ్ సెంటర్లో ఉన్నటువంటి పుస్తకాలు గొప్ప పరివర్తనను తీసుకువస్తాయని మహనీయులు గౌతమ బుద్ధుడు, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాశాహెబ్ అంబేద్కర్ జీవిత విశేషాలతో కూడిన పుస్తకాలు నేటి యువతకు ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ నాలెడ్జ్ సెంటర్ కి బీర్ల ఫాండేషన్ నుండి పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు.ఈసందర్భంగా నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు సురుపంగ శివలింగం, భానోతు భాస్కర్ నాయక్, బొట్ల రమేష్ లను అభినందించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తాజా మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహా, నాయకులు ఎం డి అత్తహర్, కోళ్ల శివ, తదితరులు పాల్గొన్నారు.




# డాక్టర్ కృష్ణ కౌండిన్యకు అరుదైన పురస్కారం



**తొలి అక్షరం/రామన్నపేట జులై 21:** భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ, శ్రీ సత్య సాయి జిల్లా రచయితల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిన్న హిందూపురంలో నిర్వహించబడిన కార్యక్రమంలో ముట్నూరి కృష్ణారావు జాతీయ సాహితీ పురస్కారాన్ని ప్రముఖ కవి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్యకు ప్రముఖ యోగా గురువు రవి శంకర్, గజల్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా ప్రదానం చేయడం జరిగింది. వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారికి ఇచ్చే పురస్కారాల్లో భాగంగా కవిగా, అధ్యాపకునిగా పలు రచనలు గావించడమే కాకుండా అనేక సాహితీ కార్యక్రమాలను నిర్వహిస్తూ సాహితీరంగంలో విశేషమైన కృషిగావిస్తున్నందుకు గాను ఈ పురస్కారాన్ని కృష్ణ కౌండిన్యకు ఇవ్వడం జరిగింది. పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావుతో పాటు అధ్యాపకులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, సాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, సృజన సాహితీ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, డాక్టర్ మహ్మద్ హసేనా, తేజస్విని సాహితీ సంస్థ నిర్వాహకులు పెందోట సోము, ఏభూషి నరసింహ, శీలం భద్రయ్య తదితర కవులు, రచయితలు అభినందనలు తెలియజేశారు.

# ఓ కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ

- సోషల్ మీడియాలో యువజన కాంగ్రెస్ నాయకుల, కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** పదేండ్లు అధికారంలో లేనప్పుడు గత పాలకుని అక్రమాలను ఆగడాలను అరికట్టి ఎదురించి, బెదిరించి పోరాడిన ఓ కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ..! కష్టకాలంలో జెండా మోసి, జై కొట్టి పార్టీ కోసం ధర్నాలు రాస్తారోకోలు చేసి జై కాంగ్రెస్ అన్నాడా ఓ కాంగ్రెస్ స్సోడా నీకు విలువెక్కడ..! పోలింగ్ బూత్ ల దగ్గర చేయి గుర్తుకు ఓటెయ్యమని పంచాయతీ పెట్టుకొని ఓట్లేపించి నోడా! ఇంటింటికి తిరిగి పార్టీ సభ్యత్వాలు చేసినోడా ఓ కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ..! ఇతర పార్టీలో పెత్తనం కోసం పోయి పదవి కొనుక్కోని మళ్ళీ నీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈడా కూడా పెత్తనం చెయ్యవచ్చే కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ..! పార్టీ సభ్యత్వ సమయం రాగానే ముందుండి శక్తి అప్ సభ్యత్వం, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం,ఎన్ ఎస్ యు ఐ సభ్యత్వం, యూత్ కాంగ్రెస్ సభ్యత్వం, డోర్ టూ డోర్ క్యాంపెనింగ్ సభ్యత్వం, మహిళ కాంగ్రెస్ సభ్యత్వం, అంటూ అన్ని చేయించే సర్పంచ్ కోసమో, ఎంపీటీసీ కోసమో, కౌన్సిలర్ కోసమో, సీటడుగితే పైసళ్ళున్నాయా నీ దగ్గర, ఈ సారి గా పార్టీ లీడర్ వస్తుండు గాయనకు ఇద్దాం టికెట్ అంటుండే ఓ కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ.! అధికారం కాంగ్రెస్ పార్టీది అయినప్పుడు పార్టీ మీటింగ్లలో వేదికల మీద కూర్చుంటానికి ఒక్క కాంగ్రెస్ నాయకుడినైనా సీటు ఉందా ఓ కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ..! ఎన్నికలు రాగానే పార్టీ ప్రచారం నిర్వహించేదెవరు, ఓటర్ల దగ్గరకు పోయేదెవరు, ఓట్లు అడిగేదెవరు, ఓటు వేయించేదెవరు, పోలింగ్ బూత్ లో కూర్చునేదెవరు. వృద్ధుల వికలాంగులను తీసుకొచ్చి ఓట్లు వేయించేదెవరు. ఇన్ని చేస్తే ఓ కాంగ్రెస్సోడా నీకు విలువెక్కడ..! సార్ వస్తుండనగానే తెల్ల అంగీ ఇస్త్రీ చేసుకొని పోయి ఓ మూలన నిలబడి ఒంగి ఒంగి దండాలు పెట్టిన ఒక్కనాడన్న సారుతో కూసోని చాయ్ తాగనిచ్చిరా నీకున్న కష్టాన్ని చెప్పనిచ్చిర్రా! ఓ కాంగ్రెసోడా నీకు విలువ ఎక్కడ..! కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల ఆవేదన.

# కాంగ్రెస్ కార్యకర్త నర్సింగరావు మృతి

- నివాళులర్పించిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు
- 5 వేల ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలోని 35 వార్డ్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గోపరాజు నర్సింగరావు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ సంఘటన తెలుసుకున్న టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణిలు నర్సింగరావు పార్థివదేహానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.5 వేల ఆర్థిక సహాయం అందించారు. రవికుమార్ మాట్లాడుతూ ఆయన మృతి పార్టీకి తీరనిలోటని తన జీవితాంతం చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీకి సేవలందించారని, వారు మన మధ్య లేకపోవడం బాధాకరమని, వారు కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు అందించిన సేవలు గుర్తుండిపోతాయని అన్నారు. వారి కుటుంబాన్ని సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు జిన్నా మల్లేష్, శివకుమార్, శ్రీనివాస్, కృష్ణ, నరసింహ, కార్యకర్తలు నాయకులు నివాళులు అర్పించినారు.

# తెలంగాణ ఉద్యమకారులారా చలో గన్ పార్క్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 21:** జూలై 22న అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర నలుమూలల నుండి తొలి దశ మలిదశ ఉద్యమకారులంతా రేపు జరుగు చలో గన్ పార్క్ పిలుపుకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడానికి మధ్యాహ్నం ఒకటి గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ వేసి గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి హెల్త్ కార్డులు, బస్సులలో ట్రైన్లో ఉచిత సౌకర్యాన్ని కల్పించి 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఒక పత్రికా ప్రకటనలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న తెలిపారు.

# సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంబించిన ఎమ్మెల్యేలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు డెంటల్ హాస్పిటల్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డిలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంధ్య నర్సింగ్ హోమ్ పేరిట గత 25 సంవత్సరాలుగా జిల్లా ప్రజలకు సేవలు అందిస్తున్న సంధ్య హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు . అధునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం , నర్సింగ్ బృందంచే వైద్య సేవలు అందిస్తారని అన్నారు . సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో జనరల్ సర్జన్ , జనరల్ ఫిజిషియన్ , డయాబెటాలజిస్ట్ , లాపరోస్కోపిక్ సర్జన్ , గైనకాలజిస్ట్ , ఆర్థో పెడిక్ సర్జన్ , స్కిన్ స్పెషలిస్ట్ , కార్డియాలజిస్ట్ , ఈ ఎన్ టి సర్జన్ , డెంటల్ సర్జన్ ల పర్యవేక్షణలో రోగులకు చికిత్స అందిస్తారని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో సంధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సంధ్యా, డా.ఎం సుధీర్ రెడ్డి, డా. వి. సాయి కిరణ్, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ కర్తల శ్రీనివాస్,యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# సన చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన గొంగిడి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఎండీ నాభి సన చికెన్ సెంటర్ ని ప్రారంభించిన మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రేపాక స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణ స్వామి, సీసా శేఖర్, కానుగు రాజు, కానుగు అనిల్, ఎడపల్లి స్వామి, చిన్నం మల్లయ్య,రేపాక నవీన్, మైల పోషలు, ఎడపల్లి రఘువరన్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన గొంగిడి మహేందర్ రెడ్డి. పుల్లాయగూడెంలో బిఆర్ఎస్ రైతు విభాగం మండలాధ్యక్షుడు పుట్ట నర్సిరెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి మృతిచెందగా, పోతిరెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ యయాతి రాజు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు, దుప్పల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ ఆరూరి యాదయ్య మాతృమూర్తి ఆరూరి పున్నమ్మ మృతి చెందగా, నీలా పుల్లయ్య హేమ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుంబాలను డిసిసిబి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన వెంట టిఆర్ఎస్, జిల్లా మండల గ్రామా నాయకులు ఉన్నారు.



# ఘనంగా మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 21:** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు రామన్నపేట సుభాష్ సెంటర్లు కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసినారు కాంగ్రెస్ పార్టీ నినాదాలు మల్లికార్జున్ కార్గే నాయకత్వం రాహుల్ గాంధీ నాయకత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం శాసనసభ్యులు వేముల వీరేశం నాయకత్వం అంటూ నినాదాల చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ నాసర్ వనం చంద్రశేఖర్ మీర్జా బషీర్ బేగ్ బొడ్డు సాలయ్య కోట సుధాకర్ మొహమ్మద్ అక్రం మోటో రమేష్ బొడ్డు శంకరయ్య కొమ్ము శేఖర్ ఆమోద లక్ష్మణ్ అనంత కుమార్ కేశవదాస్ వెంకటేశం గురుకుశివ మీర్జా ఖదీర్ మహమ్మద్ కరీం గొలుసుల ప్రసాద్ మోటే మహేష్ మొహమ్మద్ జానీ మొహమ్మద్ గాదే అంజి రిజ్వాన్ కక్కిరేణి రవీందర్ కె సుదాస్ ఉదయ్ కొమ్ము వెంకటేష్ డేవిడ్ శేఖర్ రుద్రాల శంకరయ్య మొహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు

# రెడ్లపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు



**తొలి అక్షరం/నంద్యాల, జూలై 21:** కూటమి ప్రభుత్వంలో రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని,పరుష పదజాలంతో దూషిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రెడ్డి కమ్యూనిటీ సొసైటీ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు ఇడమకంటి జయ భారత్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక రెడ్డి కమ్యూనిటీ సొసైటీ కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జయ భారత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ఎలాంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా రాష్ట్రం లో ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని వారి మనోభావాలు దెబ్బతినేలా నాయకులు దూషణలు చేస్తున్నారన్నారు. నగరి ఎమ్మెల్యేగాలి భానుప్రకాష్..

విచక్షణ కోల్పోయి, మహిళ అని చూడకుండా సభ్యసమాజం సిగ్గుతో తలదించుకు నేలా మాజీ మంత్రి రోజాపై అసభ్యకరవ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

# లష్కర్ బోనాలు ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్..

**- దగడ్ సాయి ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**- మాజీ ఎంపీపీకి శివన్నకు సత్కారం..**



**తొలి అక్షరం/నందిగామ, జులై 21:** ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ లోని బోయిన్ పల్లి లో సోమవారం జరిగిన బోనాల పండుగ వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన బోనాల తొట్టెల కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శివన్నని దగడ్ సాయి, నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలకు సికింద్రాబాద్ ప్రాంతం పెట్టింది పేరని, ఇక్కడ జరిగినంత వైభవంగా ఎక్కడ కూడా బోనాల ఉత్సవాలు జరగవని అన్నారు. ఈ చక్కని ఆధ్యాత్మికలో భాగమైనందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం తనకు అత్యంత ఇష్టమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంచి శాంతి మార్గంలో నడిపిస్తాయని స్పష్టం చేశారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదం..

**• కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ మాజీ శాసనసభ్యులు • నల్గొండ మండలం అన్నారెడ్డి గూడెంలో ఘటన • చెట్లు కొడుతుండగా బండిపై వెళ్తున్న వారిపై విరిగిపడ్డ కరెంటు స్తంభం • రెండు రోజులైనా స్పందించని విద్యుత్ అధికారులు • విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం పై.. ఆగ్రహం వ్యక్తం చేసిన కంచర్ల.**

**తొలి అక్షరం/రామన్నపేట జులై 21:** నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ... ప్రమాదంలో గాయపడ్డ నల్గొండ మండలం అన్నారెడ్డి గూడెం గ్రామం శాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు.. కుటుంబాన్ని వారు చికిత్స పొందుతున్న ఐకాన్ హాస్పిటల్ లో పరామర్శించారు. వారు ప్రమాద వివరాలు తెలియచేస్తూ.. తాను తన భార్య మంజుల కుమారుడు హర్షవర్ధన్ తో కలిసి పొలానికి బండిమీద నిన్న ఉదయం 10:30



ప్రాంతంలో.. బయలుదేరి వెళుతుండగా., అన్నారెడ్డి గూడెం గ్రామ శివారులో... విద్యుత్ అధికారులు చెట్లు కొట్టుతున్నారు.. అందులో ఒక చెట్టు విద్యుత్ స్తంభంపై విరిగిపడి.. అదే దారిలో ప్రయాణిస్తున్న తమపై పడిందని.. అదృష్టవశాత్తు తాను తన భార్య స్వల్ప గాయాలతో బయటపడ్డా మని తమ కుమారునికి.. తలకు బలమైన తీవ్ర గాయాలయ్యాయని.. తాము వెంటనే ఐకాన్ ఆస్పత్రికి తరలించామని తెలియచేసారు. కానీ ఇంతవరకు విద్యుత్ సంస్థకు చెందిన అధికారులు ఎవరూ తమ పరామర్శించలేదని.. కంచర్లకు తెలియజేశారు. దీంతో వెంటనే స్పందించిన కంచర్ల .. విద్యుత్ ఉన్నతాధికారులతో ఫోన్లో సంభాషించి.. విద్యుత్ అధికారుల నిర్లక్ష్య పట్ల తన తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు...



కనీస మానవత్వం లేకుండా..తమ నిర్లక్ష్యం వల్ల తీవ్ర గాయాల బాధ తో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాలుని పరామర్శించక పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్ అధికారులు బాధితులను పరామర్శించి వారి చికిత్సకయ్యే ఖర్చులు భరించి వారికి.. విద్యుత్ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ మాజీ ఎంపీపీ నారబోయిన బిక్షం, మాజీ సర్పంచ్ రాము బీరం గోపాల్ రెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెంపుకై చలో భువనగిరి

**• వికలాంగులకు 4000 నుండి 6000 రూపాయలు వృద్ధులు వితంతువులకు 2000 నుండి 4000 రూపాయల పెన్షన్ పెంపుకొరకై హలో విహెచ్పిఎస్ చలో భువనగిరి • జూలై నెల 22న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండల కేంద్రంలో విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం • ముఖ్య అతిథులుగా ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండల కేంద్రంతో పాటుగా చీకటిమామిడీ



గ్రామంలో మరియు రాజాపేట మండల కేంద్రంను విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికిఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ జూలై 22వ తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భువనగిరి జిల్లా కేంద్రానికి రాబోతున్నారు. కావునా జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో విహెచ్పిఎస్ ఆసరా పెన్షన్ హక్కుల పోరాట సమితి నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మందాల రామస్వామి,సీనియర్ ఎమ్మార్పియస్, ఎంఎస్పీ నాయకులు పర్రె వెంకటేష్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల నాయకులు బొర్రా నర్సింహ్మా మాదిగ, మైలారం జంగయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు రాంగోళ్ళ శ్రీనివాస్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి నాయకులు మైలారం గణేష్ మాదిగ, బొర్రా శంకరయ్య మాదిగ,పెద్ద మేతర మద్దురి జంగయ్య,పర్రె రాజు,పర్రె ఆంజనేయులు,పర్రె సుదర్శన్,గడ్డం రాములు, గ్యార లక్ష్మయ్య, బొర్రా నర్సమ్మ, మోత్కుపల్లి నాగమ్మ, లింగంపల్లి కలమ్మ, చిలిమిల రాములమ్మ, తుడుం సాయి, మోత్కుపల్లి శ్రీకాంత్, ముదుగుల కిట్టు, గ్యార నవీన్, మోత్కుపల్లి నవీన్, కొంపల్లి అనిల్, లింగంపల్లి భాను, సిద్దెంకి జైపాల్,కోయ సమ్మయ్య మాదిగ, బాలు మాదిగ,చేనేత పెన్షన్ దారుల సంఘం నాయకులు కోయ యాదమ్మ, జానమ్మ, గౌరమ్మ, శంకరయ్య, పాల్గొన్నారు.

# బీబీనగర్‌లో రేషన్ సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**• ప్రజా పాలన-ప్రగతి బాట కార్యక్రమంలో పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ మరియు, మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్,కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గోలి పింగల్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, జాయింట్ కలెక్టర్ , ఆర్డీవో , పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గడ్డం బాల్రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మయ్య, స్థానిక మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి , పంజాల వెంకటేష్ గౌడ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బండారి ఆగమయ్య గౌడ్, సోమ ముత్యాలు యాదవ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీబీనగర్ మండలం లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు



**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 21:** మండలం కేంద్రంలోని అన్ని గ్రామాలలోస్థానిక మహిళలు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మహిళలంతా ఒకే చోట కలిసి వారికి నచ్చిన డిజైన్లు గోరింటాకు చేతికి అలంకరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారంగా సాగుతుందని తెలుపుతూ వాతావరణం లో మార్పుల కారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలను నివారించడానికి చర్మ సంరక్షణ కోసం అలాగే సాంప్రదాయం ప్రకారం స్త్రీల అలంకరణలో భాగంగా గోరింటాకును పెట్టుకుంటారని అన్నారు. ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం సాంస్కృతిలో ఒక భాగంగా భావిస్తూ స్త్రీలు క్రమ చేతులకు కాళ్లకు గోరింటాకు పెట్టుకుని అందంగా కనిపించేందుకు ఇష్టపడతారని తెలిపారు. గోరింటాకు గర్భాశయ దోషాలను తొలగిస్తుందని స్త్రీల ఆరోగ్యాన్ని కాపాడుతుందని నమ్మడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు తో పాటు తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెసు పార్టీకి గుర్తుకు రాలేదా





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** తెలంగాణ భవన్లో మాజి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రెస్ మీట్. ప్రెస్ మీట్లో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, నేతలు నాగేందర్ గౌడ్,పల్లే రవి కుమార్ గౌడ్,గట్టు రాంచందర్ రావు,కిషోర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల వివక్ష చూపుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాలేదా. 34 శాతం రిజర్వేషన్లపై 2013లో కాంగ్రెస్ పార్టీ కోర్టుకు అఫిడవిట్ ఇచ్చి ఈ సారికి మాత్రమే బీసీ రిజర్వేషన్లు అని చెప్పింది.కాంగ్రెస్ పార్టీ మూలంగానే ఏపీ, తెలంగాణలో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి.బీసీలకు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. బీసీల పట్ల రేవంత్ రెడ్డి ఎప్పుడూ సానుకూలంగా లేరు. 2018లో మహారాష్ట్రలో ఆర్డినెన్స్ ఇచ్చి ఎన్నికలకు వెళ్తే నామినేషన్ల తర్వాత కోర్టుతీర్పు ద్వారా ఎన్నికలు ఆగాయి.కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళ్ళడంతోనే బీసీలకు గతంలో రిజర్వేషన్లు రాలేదు. ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకువెళ్లే సోయి రేవంత్ రెడ్డికి లేదు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ వద్దకు తీసుకువెళ్లి కేంద్రంపై పోరాటం చేస్తామని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చి ఎన్నికలు నిర్వహించాలి. తుంగతుర్తి నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా గౌడన్నలకు ఇస్తామన్న హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసిన శ్రీకాంత్ అనే యువకుడిని కొట్టించారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేస్తామని రేవంత్ రెడ్డి మాటతప్పారు. శ్రీకాంత్ పై జరిగిన దాడిపై సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.

# పాత్లావత్ మేఘనాథ్ మృతి బాధాకరం

**• బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**



**తొలి అక్షరం/కొత్తూర్ జులై 21:** రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండల బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ నాయక్ తండ్రి మేఘనాథ్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు. ఈరోజు వారి స్వగ్రామమైన రాగ్య తండాకి వెళ్ళి మేఘనాథ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారికి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండేందుకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు..

# మోటకొండూరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా చామల మహేందర్ రెడ్డి, ఉప అధ్యక్షుడిగా షేక్ ఉస్మాన్
- ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు, జాయింట్ సెక్రటరీగా సూధగాని నవీన్ గౌడ్, కోశాధికారిగా కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి
- సహాయ కార్యదర్శులుగా పుల్లె నరేష్ యాదవ్, కోలా పరుశురాములు గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో సోమవారం రోజున ప్రెస్ క్లబ్ నూతన కమిటినీ ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా చామల మహేందర్ రెడ్డి (వార్త) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా షేక్ ఉస్మాన్ (ప్రజా పక్షం) ,ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు (క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ), కోశాధికారిగా కంది చంద్రకళ వెంకటరాం రెడ్డి (రాయల్ పోస్ట్), జాయింట్ సెక్రటరీగా సూదగాని నవీన్ గౌడ్ (మన తెలంగాణ), సహాయ కార్యదర్శులుగా కోల పరశు రామ్ (మనం) ,పుల్లె నరేష్ (నవ తెలంగాణ), కమిటీ సభ్యులుగా గట్టికొప్పుల శ్రీనివాస్ (నిజం చేపుతాం)లు ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా అద్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తనను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు జర్నలిస్టుల సమస్యలపై పోరాడతానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ వాహనంపై దాడిని ఖండించిన తెలంగాణ బీసీ మహాసభ



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 21:** వ్యక్తి భావ ప్రకటనకు స్వేచ్ఛ కల్పిస్తూ సమాజంలోని మంచి చెడులను అందరికీ వివరించాలనే గొప్ప సత్సంకల్పంతో ఆవిర్భవించినదే జర్నలిజం. కత్తి కన్నా కలం గొప్పదని చెప్పడానికి ప్రత్యక్ష నిదర్శనం ఈ జర్నలిజం. సమాజాన్ని ప్రక్షాళన చేయాలన్నారాజకీయాన్ని స్పటిక సాదృశ్యంగా సమాజం ముందు నిలపాలన్నా ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళాలన్నా ప్రజల బాధలని ప్రభుత్వాలకు చేరవేయాలన్నా.,... మనకు ముందుగా గుర్తుకు వచ్చేది. పత్రికలు పాత్రికేయులు.వీరు అన్ని వర్గాల వారికి వారధిలా పని చేస్తూ ప్రజల మధ్య గొప్ప సంఘీభావాన్ని సామరస్యతను సృష్టించడంలో ముందుంటారు. నిష్పక్షపాత ధోరణితో వ్యవర్తించే జర్నలిస్టులపై అక్కసు పెంచుకున్న కొందరు ఈ మధ్య తమ సంకుచిత భావాన్ని ప్రదర్శిస్తూ దాడులు జరుపుతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం.షాద్ నగర్ పట్టణ సీనియర్ జర్నలిస్ట్ ఖాజా భాష వాహనంపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి అందరూ పడుకున్న సమయంలో దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టడం అత్యంత హేయమైన చర్యగా భావించవచ్చు.సమాజ హితం కోరి తమ మేధస్సును పణంగా పెట్టి ఎందరికో మార్గదర్శకంగా నిలిచిన జర్నలిస్టులపై అనుచితంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునే పరిస్థితికి మూల కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బిసి మహాసభ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ , కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కే కృష్ణాజి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, రంగరెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మ , రంగారెడ్డి జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షులు మంగ అశోక్ తదితరులు సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషను పరామర్శించి సంఘీభావం తెలపడం జరిగింది.

# జూలై23న విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలి:ఎస్ఎఫ్ఐ




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** జూలై 23న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ సమావేశం భువనగిరి పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్ అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిధిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ హాజరైయ్యారు.

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

**- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 21:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పార్టీ నేతలు పాల్గొన్నారు.

# బాపూజీ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహణ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), జూలై21:** ఇంజనీర్స్ కాలనీ, బాపూజీ పాఠశాలలో బోనాల పండుగను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పండుగ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు సంధ్యా,శ్రీదేవి, జ్యోతి,అనిత,సోని, గంగా భవాని పాల్గొన్నారు. ఇంజనీర్స్ కాలనీ అధ్యక్షులు శంకర్ రావు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, బోనాల పండుగ గొప్పతనాన్ని, పరంపరలను పిల్లలకు వివరించారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత సందడిగా మార్చారు. చిన్నతనం నుంచే పిల్లలకు బోనాల పండుగ సంప్రదాయాలను తెలియజేయడం ద్వారా మన సంస్కృతిని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.




# సిద్దాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ

- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- పాల్గొన్న సీనియర్ నాయకులు ఎమ్మె సతయ్యనారాయణ





**తొలి అక్షరం/కొత్తూరు, జులై 21:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో సోమవారం బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,ఎమ్మె సతయ్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్యానాయక్, నరేందర్ రెడ్డి,శివా చారి, వడ్డె మల్లేష్, మహేష్,పట్లావత్ రమేష్,నావజ్ రెడ్డి, వడ్డే మహేష్ బాబురాజ్,జనార్ధన్ చారీ,జెంబారి కుమర్, రాజు నాయక్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వారిపై ఎస్వోటీ పోలీసుల దాడి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కరుణ ఎలక్ట్రానిక్స్ షాప్ పైన పేకాట ఆడుతున్న వారి పై ఎస్వోటీ పోలీసుల దాడి. రూ,8440, ఐదు మొబైల్ ఫోన్లు,3సెట్ల కార్డ్స్ ను స్వాధీనం చేసుకొని ఐదుగురునీ పట్టుకొని కేసు నమోదు చేసిన పోలీసులు.పేకాట ఆడిన వారిని పోలీసులు సామా కృష్ణరెడ్డి తండ్రి వీరారెడ్డి,ఎరుకల పాపయ్య తండ్రి అబ్బయ్య,బొడ శ్రీనివాస్ తండ్రి యాదయ్య, జెట్ట దనుంజయ్ తండ్రి మల్లయ్య, బుతరాజు సతీష్ తండ్రి యాదయ్య లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యురాలు హానుమండ్ల యశస్విని రెడ్డి

**పెద్దవంగర జులై 21(తొలి అక్షరం):** పాలకుర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పెద్దవంగర మండలం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా, వారి మొరల్ని పెదవిపైకి తీసుకురాలేకపోయారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల



కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు డి ఎం ఎచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్., మండల అధ్యక్షులు, ముద్దసాని సురేష్,ఉపాధ్యక్షలు రంగు మురళి. సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్,



మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ నెమరుగమ్ముల ప్రవీణ్ రావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి పొడిచేట్టి సైదులు.మార్కెట్, చైర్మన్, డైరెక్టర్లు యూత్ నాయకులు బిసు హరికృష్ణ. మహిళా నాయకులు చిలుక దేవేంద్ర. సోషల్ మిడియా నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రేషన్ కార్డు లబ్దిదారులు పాల్గొన్నారు

# సరైన వైద్యులు లేక మహిళ మృతి

**- సిపిఐఎంఎల్ లిబరేషన్ కార్యదర్శి మారపల్లి మల్లేష్**

**తొలి అక్షరం/చిట్యాల, జులై 21:** టేకుమట్ల మండలానికి చెందిన మహిళ చిట్యాల హాస్పిటల్ కి ఆరోగ్యం బాగాలేక పోవడంతో అంబులెన్స్ లో ఆస్పత్రికి రావడం జరిగింది వచ్చిన తర్వాత అంబులెన్స్ లో తీసుకొచ్చినటువంటి ఈ పి టి వ్యక్తి12 గంటల సుమారులో ఆక్సిజన్ పెట్టినాడు ఆక్సిజన్ పెట్టిన వెంటనే డమెల్ మనీ శబ్దం పేలింది..... ఈపీటి వెంటనే తొందరగా బయటికి వచ్చినాడు ఏం జరిగిందని పేషెంట్లు అందరూ నిద్ర లేచారు అప్పటికి చనిపోయిందని తెలిసిందిప్రజలందరికీ ఎంతో అందుబాటులో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి చిట్యాల ఈరోజు దివాలా తీయడానికి కారణం పాలకులే నిర్లక్ష్యం మూలంగా నిండుపానం బలైపోయింది అన్నారు తమ ఉద్యోగాన్ని కాపాడుకోవడం కోసమే తప్ప బాధ్యతతో పనిచేసిన దాఖలు లేవు తక్షణమే హాస్పిటల్ పైదృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గారిని పోలీసు సిబ్బందికి విజ్ఞప్తి చేశారు


# వీరమల్లు కోసం చాలా కష్టపడ్డాం

**మూవీని ప్రమోట్చేయడంనాకు తెలియదు -ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు**
**మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి**



పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీక్రి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.

## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు



రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

## పెద్ద హీరోలతో నటించడం వేస్ట్! : నిత్యామీనన్



దక్షిణాది చిత్రసీమలో ట్యాలెంటెడ్ హీరోయిన్లలో నిత్యామీనన్ ఒకరు. చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె... స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'అలా మొదలైంది' సినిమాతో తెలుగులోని ఎంట్రీ ఇచ్చింది. మలయాళం, తెలుగు, తమిళ్, కన్నడ చిత్రాలలో నటించిన నిత్య... బాలీవుడ్ లో సైతం మెరిసింది. 'భీమ్లా నాయక్' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో నటించలేదు.తాజాగా బడా హీరోలపై ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. పెద్ద హీరోల సినిమాల్లో నటించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని నిత్య చెప్పింది. చిన్న హీరోల సినిమాల్లో నటిస్తేనే హీరోయిన్లకు మంచి పేరు వస్తుందని, కిక్ ఉంటుందని తెలిపింది. తన పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే ఆ చిత్రంలో నటిస్తానని చెప్పింది. అందుకే సినిమాలకు లాంగ్ బ్రేక్ తీసుకున్నానని తెలిపింది.

## మరో తెలుగు మూవీలో ఉపేంద్ర!



ప్రముఖ కన్నడ నటుడు ఉపేంద్ర పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న తెలుగు సినిమాలో నటించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఆయన దర్శకత్వం వహించిన అనువాద చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఉపేంద్ర, ఆ తర్వాత నేరుగా పలు తెలుగు సినిమాల్లో నటించి ఇక్కడి ప్రేక్షకుల అభిమానాన్ని పొందుతున్నాడు. కన్యాదానం, ఒకే మాటతో మొదలై సన్నాఫ్ సత్యమూర్తి, గని వంటి చిత్రాల్లో ఉపేంద్ర నటించారు.ప్రస్తుతం రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఆంధ్ర కింగ్' సినిమాలో ఉపేంద్ర ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో పాటు ఆయన మరో తెలుగు సినిమాకు కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఉపేంద్రను 'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్ కలిసి కథ వినిపించారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్న ఈ కథకు ఉపేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు వంద కోట్ల రూపాయల వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

## ఆలియా ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా!



కొత్త కుర్రాడు అహాన్ పాండే -కొత్తమ్మాయి అనీత్ పద్దా జంటగా నటించిన %-%సైయ్యారా%-% ఈ ఏడాది బెస్ట్ ఓపెనర్ గా రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించారు. ఈ అద్భుత ప్రేమకథా చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించారు. ఆషిఖి 2, ఏక్ విలన్ తర్వాత మోహిత్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంగా ఇది నిలిచింది. సయ్యారాపై ఇంతకుముందు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో నటించిన డెబ్యూ నటులను, మోహిత్ సూరిని ఆయన ప్రశంసించారు. ఈ సినిమా చూసిన తర్వాత అగ్ర కథానాయిక అలియా భట్ తన ఇన్‌స్టాలో ఒక నోట్ రాసింది. అహాన్ - అనీత్ నటనపై అలియా ప్రశంసల వర్షం కురిపించింది. నేను చివరిసారిగా ఇద్దరు నటులను ఇంత విస్మయంతో ఎప్పుడు చూశానో గుర్తులేదు. నా కళ్ళలో నక్షత్రాలతో.. మీ కళ్ళలోని నక్షత్రాలను చూస్తున్నాను. మీరిద్దరూ ఇంత గొప్ప వ్యక్తిత్వంతో.. ఇంత నిజాయితీతో ప్రకాశిస్తున్నారు.. నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ చూడగలను. నిజాయితీగా చెప్పాలంటే.. నేను మళ్లీ ఈ సినిమా చూస్తాను!" అంటూ ఆలియా వ్యాఖ్యానించింది. ఈ సినిమాను తెరకెక్కించిన మోహిత్ సూరి పైనా ఆలియా ప్రశంసలు కురిపించింది. ఎంతటి గొప్ప అనుభూతి..ఎంతటి అద్భుత సంగీతం! సినిమాలు మాత్రమే మీకు ఇలాంటి అనుభూతినిస్తాయి. సైయారా హృదయంతో, ఆత్మతో నిండి ఉంది. మీతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అందమైన సృష్టికి అభినందనలు. ఇది కేవలం సినిమా కాదు.. అంటూ ప్రశంసల వర్షం కురిపించింది ఆలియా.